సాక్షి ప్రకాశం

బుధవారం। 7। ఫిబ్రవరి। 2024



విభిన్న ప్రతిభావంతులకు ప్రోత్సాహం

రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు ప్రోత్సాహం అందిస్తోందని మార్కాపురం సబ్‌కలెక్టర్ రాహుల్ మీనా పేర్కొన్నారు.

- 8లో..



అనుమానాస్పద మృతి కాదు.. హత్య

మార్కాపురం పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈనెల 3న రోడ్డుపై తీవ్రగాయాలతో మృతి చెందిన కేసు హత్యగా తేలినట్లు పోలీసులు తెలిపారు.

- 8లో..

వాతావరణం

గరిష్టం/కనిష్టం 34/24

ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. చల్లని గాలులు వీస్తాయి. పొగమంచు కురుస్తుంది.

సార్వత్రిక వేడి షురూ..

సార్వత్రిక పోరుకు అటు రాజకీయ పార్టీలు..ఇటు అధికార యంత్రాంగం సిద్ధమైపోతున్నాయి. అభ్యర్థుల ఎంపికపై పార్టీలు కసరత్తు చేస్తుండగా పక్కాగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నారు. జిల్లాలో ఎన్నికల వాతావరణం స్పష్టంగా కనిపిస్తోంది. వాతావరణంలో మార్పులు మొదలయ్యాయి. పెరుగుతున్న ఎండలతో పాటు ఎన్నికల వేడి కూడా మొదలైపోయింది.

- ఎన్నికలకు సిద్ధమవుతున్న అధికారులు
- 37 మంది తహశీల్దార్లతో పాటు మరికొంత మంది ఎంపీడీఓలు, ఉన్నతాధికారులు బదిలీలు
- సుమారు 1.5 లక్షల ఎపిక్ కార్డులు ఓటర్లకు అందజేత
- మొత్తం ఓటర్లు 17,99,706 మంది
- మహిళలు 9,02,749, పురుషులు 8,96,859 మంది
- నామినేషన్ చివరి రోజు వరకు ఓటు నమోదుకు అవకాశం
- కలెక్టర్ దినేష్‌కుమార్ పర్యవేక్షణలో పక్కాగా ఏర్పాట్లు



ఒంగోలు అర్బన్: ఎన్నికల సంఘం ఆదేశాలతో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్‌కుమార్ పక్కాగా ఎన్నికల నిర్వహణపై ముందస్తు చర్యలు చేపడుతున్నారు. ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగాన్ని సిద్ధం చేస్తున్నారు. నిబంధనల మేరకు మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారుల బదిలీలు జోరుగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాలో తహశీల్దార్లు నెల్లూరు, గుంటూరు జిల్లాలకు బదిలీ కాగా ఆయా జిల్లాల నుంచి కొత్తగా తహశీల్దార్లు జిల్లాకు వచ్చి విధుల్లో చేరారు. వీరితో పాటు పలువురు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు కూడా బదిలీ అయ్యారు. జాయింట్ కలెక్టర్‌ను కొత్తగా నియమించారు. తహశీల్దార్లకు మండలాలు కేటాయించడంలో సైతం కలెక్టర్ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. వారి సీనియారిటీ, పనితీరు ఆధారంగా నియోజకవర్గ కేంద్రం, మండలాలు కేటాయిస్తూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకుంటున్నారు.

జనవరి 22వ తేదీ తుది ఓటర్ల జాబితాను కలెక్టర్ విడుదల చేశారు. ఆ జాబితా ప్రకారం జిల్లాలో మొత్తం 17,99,706 మంది ఓటర్లు ఉండగా అత్యధికంగా మహిళా ఓటర్లు ఉన్నారు. మహిళా ఓటర్లు 9,02,749 మంది, పురుష ఓటర్లు 8,96,859, ట్రాన్స్‌జెండర్ 98 మంది ఓటర్లు ఉన్నారు. సర్వీసు ఓటర్లు జిల్లాలో మొత్తం 6815 మంది ఉన్నారు. కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్న 18–19 ఏళ్ల వయసు ఉన్న వారు 36,996 మంది ఉన్నారు. జిల్లాలో దాదాపుగా 1.5 లక్షల మంది ఓటర్లకు ఎపిక్ కార్డులు పోస్ట్ ద్వారా అందజేస్తున్నారు. తుది జాబితా విడుదలైనా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నామినేషన్ల చివరి రోజు వరకు ఓటు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించారు.

2183 పోలింగ్ కేంద్రాలు

జిల్లాలో మొత్తం 8 అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒక పార్లమెంట్ నియోజకవర్గం ఉంది. అసెంబ్లీ నియోజకవర్గాలు యర్రగొండపాలెం (ఎస్సీ), దర్శి, సంతనూతలపాడు (ఎస్సీ), ఒంగోలు, కొండపి (ఎస్సీ), మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి నియోజవర్గాలు ఉన్నాయి. అన్ని నియోజకవర్గాల్లో కలిపి జిల్లాలో 2183 పోలింగ్ కేంద్రాలుండగా మరో 5 పోలింగ్ కేంద్రాలు కొత్తగా ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో వికలాంగులు, వృద్ధులు ఓట్లు వేసేందుకు వీలుగా ర్యాంపులు ఏర్పాటు చేస్తున్నారు. ఓటర్లకు, పోలింగ్ నిర్వహించే సిబ్బందికి ఇబ్బందులు లేకుండా అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు వేగంగా చర్యలు చేపట్టారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అన్ని శాఖల సిబ్బంది, అధికారులకు సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తూ దిశా నిర్దేశం చేస్తున్నారు కలెక్టర్ దినేష్‌కుమార్. మొత్తంగా జిల్లాలో ఎన్నికల హడావుడి స్పష్టంగా కనిపిస్తోంది.



ప్రాంతాల వారీగా ఓటర్లకు చేర్చేందుకు సిద్ధం చేస్తున్న ఎపిక్ కార్డులు

ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తాం



అన్ని శాఖల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహిస్తాం. అందుకు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాం. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాం. ఆయా ప్రాంతాల్లో పోలీసు శాఖ పటిష్టమైన జాగ్రత్త చర్యలు తీసుకుంటోంది. అంతేకాకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తహశీల్దార్లు, పోలీసు శాఖలతో పాటు మరికొంత మంది అధికారులు, ఉద్యోగులను బదిలీ చేస్తున్నాం. వారి స్థానాల్లో పక్క జిల్లాల నుంచి వచ్చిన వారితో పోస్టింగ్ కేటాయించాం. ఎన్నికల నిర్వహణ సజావుగా, పారదర్శకంగా జరిపేందుకు ప్రణాళికబద్ధమైన చర్యలు చేపడుతున్నాం.

– ఏఎస్ దినేష్‌కుమార్, కలెక్టర్

న్యూస్‌రీల్

జిల్లాకు ఇద్దరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు

ఒంగోలు అర్బన్: డిప్యూటీ కలెక్టర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాకు ఇద్దరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను నియమించారు. సివిల్ సప్లయిస్ విజిలెన్స్–1గా బీఎల్ఎస్ రాజకుమారిని నియమించారు. అదేవిధంగా మార్కాపురం భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా ఏపీఎస్‌డబ్ల్యూ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ ఎస్‌డీసీగా ఉన్న ఆర్.శివరావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

20 మంది తహసీల్దార్లకు పోస్టింగ్‌లు

ఒంగోలు అర్బన్: బదిలీపై జిల్లాకు వచ్చిన 20 మంది తహసీల్దార్లకు కలెక్టర్ దినేష్‌కుమార్ పోస్టులు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టరేట్ అడ్మిన్ సూపరింటెండెంట్‌గా శ్రీకాంత్ కేదార్‌నాథ్, కలెక్టరేట్ ఎంఏజీఎల్ సూపరింటెండెంట్‌గా వి.లావణ్య, కో ఆర్డినేషన్ సూపరింటెండెంట్‌గా డి.మల్లికార్జునరావు, ల్యాండ్–1 సూపరింటెండెంట్‌గా ఎం నాగిరెడ్డి, తహసీల్దార్లుగా గిద్దలూరు ఎం సుజన్‌కుమార్, ఒంగోలు అర్బన్ కె.రవికుమార్, మార్కాపురం బి.సోమ్లానాయక్, యర్రగొండపాలెం జి.సిద్దార్థ్, చీమకుర్తి జి.రమేష్‌కుమార్, దర్శి జి.సుజాత, కంభం ఎస్ రామయ్య, పొన్నలూరు ఎంవీఎస్ సుధాకర్‌రావు, ఒంగోలు ఆర్డీఓ కేఆర్‌సీసీ పి.అనురాధ, ఒంగోలు రూరల్ ఎం డేనియేల్, దోర్నాల కె. దాసు, సింగరాయకొండ జె.ప్రసాదరావు, బేస్తవారిపేట డి.పద్మనాభుడు, టంగుటూరు వైవీబీ కుటుంబరావు, సీఎస్‌పురం ఎస్‌కే నాగూల్‌మీరా, ఎన్‌జీపాడు బి.పద్మావతిలను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రజలను మోసగించిన బీజేపీని ఓడించాలి



ప్రసంగిస్తున్న రైతు నాయకుడు చుండూరి రంగారావు

ఒంగోలు టౌన్: దేశ ప్రజలను అన్నీ విధాలుగా మోసగించిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో చిత్తుగా ఓడించి గుణపాఠం చెప్పాలని కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని ఆచార్య రంగ భవన్‌లో సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆయన ప్రసంగించారు. కేంద్రంలోని రైతాంగ, కార్మిక, ప్రజావ్యతిరేక ప్రభుత్వాన్ని ఓడించాలని కోరుతూ ఈ నెల 16వ తేదీ దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌ను ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. రైతుల రుణమాఫీ ఉపశమన చట్టం, ఆహార భద్రత చట్టాలను తీసుకొని రావాలని ఆచార్య రంగా కిసాన్ సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య డిమాండ్ చేశారు. జామాయిల్, సుబాబుల్, సరుగుడు కర్రకు గిట్టుబాటు ధర కల్పించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేసి పాత పద్ధతిలో 44 కార్మిక చట్టాలను అమలులోకి తీసుకొని రావాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం సుబ్బారావు కోరారు. సదస్సులో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు, అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, ఐద్వా జిల్లా నాయకురాలు రమాదేవి, పలువురు రైతు నాయకులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏల డీఏ పెంపు హర్షణీయం



వెంకటరామిరెడ్డిని సత్కరిస్తున్న నాయకులు

ఒంగోలు అర్బన్: రాష్ట్రంలో వీఆర్‌ఏల డీఏ రూ.500కు పెంచుతూ ప్రభుత్వం మంజూరు చేయడం హర్షణీయమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ చైర్మన్ కాకర్ల వెంకటరామిరెడ్డి అన్నారు. మంగళవారం జిల్లాకు చెందిన వీఆర్‌ఏల ఐక్య సంఘం నాయకులు చైర్మన్‌తో పాటు ప్రధాన కార్యదర్శి అరవపాల్‌కు విజయవాడలో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. వీఆర్‌ఏల డీఏ పెంపునకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. దీనిలో వీఆర్‌ఏ సంఘం నాయకులు మర్రి వెంకటేశ్వర్లు, యాదాల రాజు, షేక్ చాన్‌బాషా, తలారి శేఖర్, జానీ బాషా, సూర్యనారాయణ, నాగేశ్వరరావు, మీసాల వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మరోమారు వైఎస్సార్ సీపీ జెండా ఎగరేద్దాం

- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున



కొలచనకోట గ్రామంలో నాయకులతో మాట్లాడుతున్న మంత్రి మేరుగ నాగార్జునతో ఇతర నాయకులు

మద్దిపాడు: సంతనూతలపాడు నియోజకవర్గంలో మరోమారు వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేద్దామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి మేరుగు నాగార్జున అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన కొలచనకోట గ్రామ నాయకులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వైఎస్సార్ సీపీపై నమ్మకం బాగా ఉందని, ప్రజలు గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉన్న తేడాను గమనించారని అన్నారు. పేదలకు మంచి చేసే ప్రభుత్వాన్ని వదులుకోవడం ఎవరికీ ఇష్టం లేదని చెప్పారు. టీడీపీ హయాంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధికి, మనందరి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధికి పోల్చుకుంటే నక్కకు నాకలోకానికి ఉన్నంత తేడా ఉందని అన్నారు. ప్రజలు ఎప్పుడూ మంచి చేసే ప్రభుత్వాన్ని కోరుకుంటారని చెప్పారు. తాను ఈ నియోజకవర్గానికి కొత్తవాడిని కావడంతో గ్రామ నాయకులను పరిచయం చేసుకునేందుకు తానే స్వయంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తిరుగుతున్నానని, నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తానన్నారు. సంతనూతలపాడు ప్రజల సహకారంతో ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తానని పేర్కొన్నారు. ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా తాను అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి వస్తున్న ఆదరణ చూడలేక టీడీపీ కుయుక్తులు పన్నుతోందని, టీడీపీ పూర్తి స్థానాల్లో పోటీకి నిలపలేక జనసేనతో పొత్తు కలుపుకుందని ఇప్పుడు వామపక్షాల వైపు కూడా చూస్తోందన్నారు. ఎవరు ఎన్ని పొత్తులతో వచ్చినా ధైర్యంగా ఎదుర్కొనే దమ్ము ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ఉందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో పూర్తి స్థాయి మెజారిటీతో వైఎస్సార్ సీపీ గెలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 25 కుటుంబాలు మండవ అప్పారావు ఆధ్వర్యంలో మంత్రి మేరుగు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. కార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు మండవ అప్పారావు, మండల ప్రధాన కార్యదర్శి వాకా కోటిరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ సెక్రటరీ, రాయపాటి విల్సన్, గుడ్డపోతల రవి, రాయపాటి రమేష్, పిచ్చిరాజు, ఓబుల రెడ్డి, బొమ్మల రామాంజనేయులు, పల్లపాటి అన్వేష్, పైనం ప్రభాకర్, జయమ్మ సన్నపురెడ్డి రమణమ్మ, అశోక్ రెడ్డి, గ్రామ నాయకులు డొక్కా సింగయ్య, డొక్కా మత్తయ్య, సుబ్బయ్య, మస్తానమ్మ హరిబాబు, రాంబాబు పేరయ్య, తదితర గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రాజన్నను మించి జగనన్న పాలన



క్రేన్ సాయంతో గజమాలలతో శివప్రసాద్‌రెడ్డికి ఘన స్వాగతం పలుకుతున్న నాయకులు



ప్రచారంలో పాల్గొన్న బూచేపల్లి కుటుంబ సభ్యులు

- జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి
- ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండో వార్డులో 'మన ఊరికి మన శివన్న'

దర్శి: నాటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరెడ్డి పాలన ఒక సువర్ణ అధ్యాయం అయితే..అంతకు మించిన పాలనను అందిస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తండ్రికి మించిన తనయుడిగా చరిత్రలో నిలిచిపోతాడని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలోని రెండో వార్డులో ఎన్నికల ప్రచారంలో భాగంగా ‹మన ఊరికి మన శివన్న› కార్యక్రమం మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి అధ్యక్షతన రెట్టింపు ఉత్సాహంతో కొనసాగింది. ఇంటింటికీ పూలు చల్లి హారతులిచ్చి ఘనస్వాగతం పలికారు. బూచేపల్లి కుటుంబానికి క్రేన్ సాయంతో గజమాలను వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి, ఆయన సతీమణి నందిని ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలు వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి శివప్రసాద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి 100కు 100శాతం హామీలు అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అయితే.. 600 పైగా హామీలు ఇచ్చి ఒక్క హామీని కూడా అమలు చేయకుండా మేనిఫెస్టోని ఆన్‌లైన్‌లో లేకుండా మాయం చేసిన దుర్మార్గుడు చంద్రబాబు అని చెప్పారు. నాడు పిల్లనిచ్చిన మామకు చంద్రబాబు వెన్నుపోటు పొడిచి పార్టీ లాక్కొని రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారన్నారు. మళ్లీ ఎన్నికలు వచ్చే సరికి దొంగ హామీలు ఇచ్చి ప్రజలకు వెన్నుపోటు పొడిచేందుకు కట్టకట్టుకుని పొత్తులు పెట్టుకుని తెలంగాణ నుంచి మన రాష్ట్రానికి వస్తున్నారని చెప్పారు. తెలంగాణలో కాపురం ఉండే చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు రానున్న ఎన్నికల్లో ఓటు రూపంలో సరైన బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ డైరెక్టర్, వైద్య విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎస్ఎం బాషా, ఎంపీపీ సుధా అచ్చయ్య, పట్టణ అధ్యక్షుడు కట్టెకోట హరీష్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు గాలిమూటి దేవప్రసాద్, జిల్లా బీసీ సెల్ సెక్రటరీ చెరుకూరి జగన్, పాశం జయశింహారావు, షేక్ రహమ్‌తుల్లా, కౌన్సిలర్లు జగన్నాథం మోహన్‌బాబు, తుళ్ళూరి బాబురావు, మేడం మోహన్‌రెడ్డి, కర్లా భాస్కర్‌రెడ్డి, మజ్జువలి, పుట్ట రవి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ యరమల మధురెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, మాజీ జెడ్పీటీసీ దామెర్ల చంద్ర, ప్రచార కమిటీ జిల్లా కార్యదర్శి బొమ్మినేని అంకబాబు, నాయకులు ఎదురు నారాయణరెడ్డి, కర్లా వెంకటరెడ్డి, బండారు బాబు, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, షేక్ ఖాసీం వలి, నాగూర్, కొడవటి జాన్, పానుగంటి కోటేశ్వరరావు, భాస్కర్, చెవిరెడ్డి రాజారెడ్డి, వేమిరెడ్డి నాగప్రసాద్‌రెడ్డి, వెన్నపూస చెన్నారెడ్డి, యన్నం సుబ్బారెడ్డి, తల్లపురెడ్డి రాజశేఖరరెడ్డి, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలి

- ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలను త్వరగా పూర్తిచేయాలి
- కలెక్టర్ దినేష్‌కుమార్



మండల స్థాయి అధికారులతో వీడియో సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల గృహ నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని అందుకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ ఆదేశించారు. ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులతో మంగళవారం వీడియో సమావేశం నిర్వహించారు. దీనిలో కలెక్టర్ మాట్లాడుతూ గృహ నిర్మాణాలతో పాటు ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన సచివాలయాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, రైతు భరోసా కేంద్రాలను త్వరగా పూర్తి చేసి ఆయా శాఖలకు అప్పగించాలన్నారు. ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్ష–2 కార్యక్రమం పక్కాగా అమలు చేసి మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. నిర్దేశించిన కాల వ్యవధిలో పనులు పూర్తి చేయాలన్నారు. ఉపాధి పనులు, గృహ నిర్మాణాలు, ఆయుష్మాన్ భారత్, డెయిరీ యూనిట్‌ల గ్రౌండింగ్ తదితర అంశాలపై సమీక్షించారు. కేటాయించిన పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయాల్లో రెండు పూటలా బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి అని, వచ్చిన ప్రభుత్వ సేవల నగదును ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి జమ చేయాలని ఆదేశించారు. దీనిలో సచివాలయాల జిల్లా నోడల్ అధికారి ఉషారాణి, జెడ్పీ సీఈఓ జాలిరెడ్డి, హౌసింగ్ పీడీ పేరయ్య, నీటి యాజమాన్య సంస్థ పీడీ శ్రీనారెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ కొండయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఇళ్ల రిజిస్ట్రేషన్‌లో నిర్లక్ష్యం వహించరాదు

- కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



ఎం.నిడమానూరులో ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్ కుమార్

టంగుటూరు: 'నవరత్నాలు– పేదలందరికీ ఇళ్లు' ఇళ్ల రిజిస్ట్రేషన్‌లో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అన్నారు. మండలంలోని ఎం.నిడమానూరు సచివాలయాన్ని మంగళవారం సందర్శించి, ఇళ్ల రిజిస్ట్రేషన్ తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్ కుమార్ స్వయంగా కంప్యూటర్ ముందు కూర్చుని దీనికి సంబంధించిన లాగిన్‌లో వివరాలు పరిశీలించారు. సచివాలయానికి వచ్చిన ప్రజలతోనూ సచివాలయం ద్వారా లభిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం ఉండకూడదని సిబ్బందికి స్పష్టం చేశారు. ముఖ్యంగా ఇళ్ల రిజిస్ట్రేషన్ల విషయంలో పంచాయతీ సెక్రటరీ, వీఆర్వో, డిజిటల్ అసిస్టెంట్ సమన్వయంతో పని చేస్తూ ప్రక్రియను త్వరగా ముగించాలని ఆదేశించారు. ప్రభుత్వమే ఉచితంగా వీటికి రిజిస్ట్రేషన్లు చేస్తున్న విషయాన్ని, దీని ద్వారా లబ్ధిదారులకు వివిధ రూపంలో కలిగే ఆర్థిక ప్రయోజనాలను కూడా వారికి వివరించాలన్నారు. ఆర్డీఓ విశ్వేశ్వరరావు, ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీనాథ్, సర్పంచ్ పిడుగురాళ్ల షమ్ము, తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో నిలపాలి



క్రీడాకారులతో పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి

- పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి

కనిగిరి రూరల్: క్రీడల్లో రాణించి కనిగిరి ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో నిలపాలని పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి అన్నారు. ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన కనిగిరి ఖోఖో బాలికల టీంకు పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి (బన్నీ) రూ.30 వేల విలువ చేసే క్రీడా దుస్తులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడా రంగ అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేస్తున్న కృషిని కొనియాడారు. గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను, నైపుణ్యతను వెలికి తీయడమే ప్రభుత్వ లక్ష్యంగా చెప్పారు. ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో ప్రతిభ చాటిన వారికి ప్రభుత్వం ప్రశంస పత్రాలతో పాటు ప్రోత్సాహకాలు అందిస్తారని వివరించారు. విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్శిటీలో ఈనెల 9 నుంచి 13 వరకు జరిగే రాష్ట్ర స్థాయిలో పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి ప్రకాశం జిల్లాకు, కనిగిరికి ఖ్యాతి తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రైతు సంఘ జిల్లా అధ్యక్షుడు సూరసాని మోహన్‌రెడ్డి, సర్పంచ్ ముద్దా బాబు, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, ముత్యాల సుధాకర్‌రెడ్డి, పీడీసీసీబీ మేనేజర్ కృష్ణారెడ్డి, అట్లా శ్రీనివాసులరెడ్డి, ఖోఖో సంఘం జిల్లా కార్యదర్శి బీ కాశీ విశ్వనాధరెడ్డి, పీడీలు వై శ్రీనివాసులరెడ్డి, పాశం సుశీల, హజరత్ రెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

జిల్లా స్థాయి హాకీ శిక్షణ శిబిరం ప్రారంభం



హాకీ శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న డీఈఓ వీఎస్ సుబ్బారావు

చీమకుర్తి: ప్రకాశం జిల్లా సబ్ జూనియర్ హాకీ బాలుర హాకీ శిక్షణ శిబిరాన్ని డీఈఓ వీఎస్ సుబ్బారావు ప్రారంభించారు. మంగళవారం సంతనూతలపాడు మండలం మైనంపాడు డైట్ కాలేజీలో శిక్షణ బిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈనెల 10 నుంచి 12 వరకు కర్నూల్‌లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే ప్రకాశం జిల్లా జట్టుకు పీఈటీ రవికుమార్ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా స్కూలు గేమ్స్ నేషనల్స్‌లో ఆడిన క్రీడాకారులను డీఈఓ అభినందించారు. క్రీడాకారులను తీర్చిదిద్దిన పీఈటీ రవికుమార్‌ను డీఈఓ శాలువాతో సత్కరించి అభినందించారు. డైట్ కాలేజీ ప్రిన్సిపల్ కిరణ్, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పొగాకు బ్యారన్ దగ్ధం

మద్దిపాడు: మండలంలోని ఇనమనమెళ్లూరులో బ్యారన్ దగ్ధమై మూడు లక్షల రూపాయల మేర నష్టం వాటిల్లిన ఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. ఇనమనమెళ్లూరు గ్రామానికి చెందిన రైతు వాకా వెంకటేశ్వరరెడ్డి బ్యారన్‌లో సోమవారం రాత్రి 11 గంటల సమయంలో ఆకు కాల్చుతున్నారు. ఈ సమయంలో లోపల గొట్టంపై ఆకులు పడటంతో బ్యారన్‌లో నిప్పులు చెలరేగి బ్యాన్‌లో ఆకుతో సహా టైర్లు పూర్తిగా కాలిపోయాయి. ఒంగోలు నుంచి వచ్చి మంటలను అదుపు చేశారు. సుమారు 3 లక్షల రూపాయల మేర నష్టం వాటిల్లినట్లు తెలిపారు.

విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వ ప్రోత్సాహం



దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్‌మీనా తదితరులు

- సబ్ కలెక్టర్ రాహుల్‌మీనా
- దివ్యాంగులకు 'అలింకో' ఉపకరణాలు పంపిణీ

మార్కాపురం: రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు ప్రోత్సాహం అందిస్తోందని సబ్‌కలెక్టర్ రాహుల్‌మీనా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మార్కెట్ యార్డులో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అర్చన ఆధ్వర్యంలో అలింకో సంస్థ సహకారంతో దివ్యాంగులకు వీల్‌చైర్లు, ట్రైసైకిళ్లు, బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిళ్లు, అంధుల చేతికర్రలు, శ్రవణ యంత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆయా ఉపకరణాలను లబ్ధిదారులకు రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్‌తో కలిసి సబ్‌కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. ప్రభుత్వ పథకాలను వయోవృద్ధులు, దివ్యాంగులు ఉపయోగించుకోవాలని కోరారు. కార్పొరేషన్ చైర్మన్ ముంతాజ్ మాట్లాడుతూ.. దివ్యాంగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వివిధ పథకాలు ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ అర్చన మాట్లాడుతూ.. 2020లో అలింకో సంస్థ మార్కాపురంలో శిబిరం నిర్వహించి 157 మంది లబ్ధిదారులను ఎంపిక చేసిందని, వారికి ఉచితంగా వివిధ రకాల ఉపకరణాలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ డాక్టర్ మీర్జా షంషేర్ ఆలీ బేగ్, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, డీఎల్‌డీఓ సాయికుమార్, ఎంపీపీ అరుణా చెంచిరెడ్డి, ఎంపీడీఓ చందన, వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాసులు, యార్డు డైరెక్టర్లు పీఎల్‌పీ యాదవ్, డాక్టర్ మక్బుల్ బాషా, ఇ శారద, వి.రాజు, ఊటుకూరి సురేష్, చక్కా సత్యనారాయణ, సోషల్‌మీడియా ప్రతినిధులు ఎల్.శేఖర్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ముంతాజ్‌ను సన్మానిస్తున్న షంషేర్ ఆలీబేగ్, చిర్లంచర్ల కృష్ణ తదితరులు

వలంటీర్ నుంచి చైర్మన్‌నయ్యా..

- రాష్ట్రంలో దివ్యాంగులకు 1550 మోటరైజ్డ్ వాహనాలు
- స్వయం ఉపాధి కోసం ఎన్‌హెచ్‌ఎఫ్‌డీసీ ద్వారా రుణాలు
- విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్

మార్కాపురం టౌన్: గుంటూరు నగరంలో 80వ డివిజన్ వలంటీర్‌గా ప్రజలకు సేవలందిస్తున్న తనను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుర్తించి రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా నియమించారని ముంతాజ్ పఠాన్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మార్కెట్ యార్డులో ఆమె విలేకరులతో మాట్లాడారు. "పేద కుటుంబంలో జన్మించా. మా తండ్రి భవన నిర్మాణ కూలీ. నేను పుట్టుకతోనే దివ్యాంగురాలిని. వార్డు వలంటీర్‌గా నా పరిధిలో ప్రజలకు రేషన్ కార్డులు, పింఛన్లు, సంక్షేమ పథకాలు అందించా. నా సేవలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుర్తింపునిస్తూ చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పించడం జీవితంలో ఎన్నటికీ మరువలేనని" పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 10 చొప్పున మొత్తం 1550 మోటరైజ్డ్ వాహనాలను దివ్యాంగులకు అందించామన్నారు. ఒక్కోదాని విలువ రూ.1.20 లక్షలని తెలిపారు. సీఎం సూచన మేరకు వీటిలో 50 శాతం మహిళలకు కేటాయించామన్నారు. స్వయం ఉపాధి కోసం ఎన్‌హెచ్‌ఎఫ్‌డీసీ ద్వారా రుణాలు అందించామని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులకు ట్రైసైకిళ్లు, వీల్ చైర్లు, క్రచర్స్, వినికిడి లోపం ఉన్నవారికి హియరింగ్ ఫోన్లు ఇచ్చామన్నారు. చిన్నారుల కోసం ల్యాప్‌టాప్‌లు అందిస్తున్నామని, దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వలంటీర్లు ప్రజాసేవ చేయాలనే తలంపుతోనే విధులు నిర్వర్తించాలని, సంక్షేమ పథకాలను నేరుగా ఇళ్లకు వెళ్లి లబ్ధిదారులకు అందించాలని, అప్పుడే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆశయాలు నెరవేరుతాయన్నారు. అనంతరం ఆమెను మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, ఏఎంసీ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషేర్ ఆలీబేగ్, ఎంపీపీ అరుణా చెంచిరెడ్డి, డైరెక్టర్లు పీఎల్పీ యాదవ్, సత్యనారాయణ, సురేష్ ఘనంగా సన్మానించారు.

రోడ్డు పనులు ప్రారంభించిన మంత్రి నాగార్జున



కనపర్తి - నాగులుప్పలపాడు రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున, నాయకులు

నాగులుప్పలపాడు: కనపర్తి– నాగులుప్పలపాడు గ్రామాల ప్రజలకు రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా త్వరితగతిన రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయనున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి మేరుగు నాగార్జున తెలిపారు. రూ.2.5 కోట్ల రూపాయలలో నిర్మాణం తలపెట్టిన కనపర్తి– నాగులుప్పలపాడు ఆర్ అండ్‌బీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం మంత్రి మేరుగ నాగార్జున, నాయకుల చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. మంత్రి నాగార్జునకు ఆర్‌అండ్‌బీ డీఈ అరుణ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి స్వర్ణ అనిల్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఆపరేషన్ జరగడంతో అనిల్‌ను పరామర్శించి ఆర్థిక సహకారం అందజేశారు. తిరుగు ప్రయాణంలో మంత్రి నాగార్జునను కర్నూలు జిల్లా నుంచి నాగులుప్పలపాడుకు మిరప కోతలకు వచ్చిన కూలీలు ఆపి జగనన్న కే తమ మద్దతు అంటూ తెలిపారు. ఏఎంసీ చైర్మన్ మారెళ్ళ బంగారుబాబు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇనగంటి పిచ్చిరెడ్డి, వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలమలపు కృష్ణారెడ్డి, లిడ్ క్యాప్ స్టేట్ డైరెక్టర్ కంచర్ల సుధాకర్, పోలినేని కోటేశ్వరరావు, త్రినాథ్ రెడ్డి, కాట్రగడ్డ శ్రీనివాసరావు, ఎంపీటీసీలు మున్నంగి వెంకట్రావు, పొద పవన్, సర్పంచులు ఘట్టమనేని అశోక్, పాలేరు నాగేశ్వరరావు, కాటూరి ఆదిత్య, ఆనంద్, పార్టీ నాయకులు ఉన్నారు.

మిర్చి రైతుకు న్యాయం చేస్తాం

సాక్షి ఎఫెక్ట్..

ఏడీఏ రమాదేవి

మార్కాపురం: నకిలీ మిర్చి విత్తనాలు సాగుచేసి మోసపోయిన రైతుకు న్యాయం చేస్తామని వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, మార్కాపురం వ్యవసాయ సహాయ సంచాలకురాలు సీహెచ్ రమాదేవి పేర్కొన్నారు. 'నకిలీ మిర్చివిత్తనాలతో మోసపోయాను.. ఆదుకోండి' శీర్షికతో సోమవారం సాక్షిలో ప్రచురితమైన వార్తపై వ్యవసాయాధికారులు స్పందించారు. మంగళవారం ఉదయం ఏడీఏతోపాటు హార్టికల్చర్ ఆఫీసర్ రమేష్, మోహన్‌రెడ్డి, ఫీల్డు అసిస్టెంట్, కంపెనీ ప్రతినిధితో కలిసి మిర్చి సాగు చేసిన రైతు తిరుమలరెడ్డి రామిరెడ్డి పొలాన్ని పరిశీలించారు. స్టార్ జెట్ కంపెనీ విత్తనాలను రైతు వినియోగించినట్లు గుర్తించారు. మిగిలిన రైతుల మిరప తోటలను కూడా పరిశీలించామని, ఉన్నతాధికారులకు నివేదిక అందజేయనున్నట్లు చెప్పారు.



మిర్చి రైతుతో మాట్లాడుతున్న ఏడీఏ రమాదేవి

న్యాయవాదిపై క్రిమినల్ కేసులు నమోదు

పొదిలి: నిందితులకు జామీన్ ఇచ్చేందుకు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సమర్పించిన కేసులో ఒంగోలుకు చెందిన న్యాయవాది ఎం.కృష్ణారావుపై కేసు నమోదు చేసినట్లు పొదిలి ఏఎస్సై రంగారావు తెలిపారు. ఏఎస్సై కథనం మేరకు.. గతంలో కనిగిరి జేఎఫ్‌సీఎం కోర్టులో ఓ కేసుకు సంబంధించి నిందితులకు జామీన్ ఇప్పించేందుకు లాయర్ కృష్ణారావు తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించారు. అలాగే పొదిలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక చోరీ కేసు, కొనకనమిట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని యాక్సిడెంట్ కేసుకు సంబంధించి నిందితులు జామీన్ పొందుటకు పొదిలి కోర్టులో తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సమర్పించారు. కోర్టు సూపరింటెండెంట్ ఫిర్యాదు మేరకు న్యాయవాదిపై రెండు క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు ఏఎస్సై పేర్కొన్నారు.

బహిరంగ ప్రకటన

ప్రకాశం జిల్లా తర్లుపాడు మండలంలోని TARLUPADU COLLEGE OF EDUCATION, Tarlupadu, (Under the management of Andhra Evangelical Lutheran Church, Guntur) అను బీఈడీ కళాశాలకు నూతన కరెస్పాండెంట్ గా శ్రీ గొట్టిముక్కల విజయ్య బాబు గారిని 01-08-2023 తేదీన నియమించడం జరిగింది. గతంలో కరెస్పాండెంటుగా పని చేసిన శ్రీ ఏతితి కృపాకర్ గారి రెండు పర్యాయాల (2 terms) కాలపరిమితి పూర్తి అయ్యినందున ఎల్పియం: 519, 20-07-2023 తేదీన జరిగిన AELC ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశంలో శ్రీ ఏతితి కృపాకర్ గారిని తర్లుపాడు కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, తర్లుపాడు బీఈడీ కళాశాల కరస్పాండెంట్‌గా బాధ్యతల నుండి తొలగించి ఆయన స్థానంలో నూతన కరస్పాండెంట్‌గా శ్రీ గొట్టిముక్కల విజయ్య బాబు గారిని AELC కౌన్సిల్ వారు నియమించడం జరిగింది. AELC నియామక ఉత్తర్వులను చట్టబద్ధంగా పొందిన శ్రీ గొట్టిముక్కల విజయ్య గారు ది 02-08-2023 తారీఖున నూతన కరస్పాండెంట్‌గా పదవీ బాధ్యతలను స్వీకరించడం జరిగింది. అనాటినుండి ఆయన తన గురుతర బాధ్యతలను నిర్వహిస్తున్నందువలన పరిసర ప్రాంత ప్రజలు, కళాశాలలు, విద్యార్థులు, వివిధ స్థాయిలలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ వ్యక్తులు, అధికారులు మాచేత నూతనంగా నియమింపబడిన కరస్పాండెంట్ శ్రీ విజయ్యబాబు గారిని మాత్రమే సంప్రదించవలెను. సదరు విజయ్యగారు నూతన కరస్పాండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం అధికారిక ఉత్తరప్రత్యుత్తరాల నిమిత్తం ఈవిషయాన్ని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి (APSCHE) వారికి, మా కళాశాలను 2023- 2024 విద్య సంవత్సరం నుంచి గుర్తించిన ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులకు సమాచారం అందించడం జరిగింది.

ప్రస్తుతం సదరు కళాశాల సంబంధించి జరిగే బి.ఎడ్ అడ్మిషన్లు అనగా ఎడ్ సెట్ 2023 నుండి (కన్వీనర్ కోటా, మ్యానేజ్మెంట్ కోటా, స్పాట్‌అడ్మిషన్)లకు సంబంధించి మారే నూతన కరస్పాండెంట్ గా నియమితులైన శ్రీ గొట్టిముక్కల విజయ్యబాబు గారి ద్వారా మాత్రమే జరుపబడునని తెలియజేయుచున్నాము. ఈ ప్రవేశాలన్నీ కూడా విజయ్యబాబు ద్వారానే చేపట్టడం జరుగుతుంది. గతంలో కరస్పాండంట్ గా పనిచేస్తూ మా AELC ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ చే కరస్పాండంట్ గా బాధ్యతల నుంచి తొలగింపబడిన శ్రీ. ఏతితి కృపాకర్ గారికి మా కళాశాలతో గాని మా కళాశాల ద్వారా, ప్రభుత్వ, ప్రైవేటు వ్యక్తులచే నిర్వహించబడే లావాదేవీలకు గాని ఎటువంటి సంబంధంలేదు. తెలిసో తెలియకో ఎవరైనా పాత కరస్పాండంట్ తో కళాశాలకు సంబంధించిన ఆనేక విషయాల గురించి చర్చించినా, హామీలు పొందినా అటువంటివాటితో మాకు ఎటువంటి సంబంధం లేకపోవడమే కాకుండా పాత కరస్పాండంట్ గా నిర్వహించిన ఉత్తరప్రత్యుత్తరాలకు చట్టబద్ధత లేదని తెలియజేసుకుంటున్నాము.

కావున విజ్ఞులైన పెద్దలు తర్లుపాడు కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, తర్లుపాడు కు సంబంధించిన అన్ని రకములైన (ఆర్థిక, ఆర్థికేతర) సంబంధములన్నింటికీ సంబంధించి కరస్పాండంట్‌గా నియమింపబడిన శ్రీ గొట్టిముక్కల విజయ్య బాబు గారి ద్వారానే జరుపవలెనని ఇందుమూలముగా పత్రికల ద్వారా బహిరంగ ప్రకటన ఇచ్చి సవినయముగా తెలియజేసుకుంటున్నాము. ఇందుకు సంబంధించి మరేదైనా అదనపు సమాచారం కోరదగినవారు ఫోన్ నెంబర్లు 8500071111 మరియు 0863 2241623 నందు సంప్రదించవలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు

శ్రీ గొట్టిముక్కల విజయ్య బాబు, కరస్పాండెంట్, తర్లుపాడు కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, తర్లుపాడు, ప్రకాశం జిల్లా

మోస్ట్ రెవ. కె.ఎఫ్.పరదేశిబాబు, మోడరేటర్ బిషప్ AEL చర్చ్, మేనేజర్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్, బ్రాడీపేట, గుంటూరు-522 002. ఆం.ప్ర.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank of India

UMFB ఒంగోలు బ్రాంచ్, గాంధీ రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా
ఫోన్ నెం.7004070260, ఇ మెయిల్ : ubin0902756@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునదేమనగా, సెక్యూర్డు క్రెడిటర్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, UMFB ఒంగోలు బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి స్వాధీనం తీసుకొనబడినవి, వాటిని సెక్యూర్డు క్రెడిటర్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతిలో రికవరీ కొరకు తేది.28.02.2024న అమ్మకం జరుపుటకు నిర్ణయించినారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, UMFB ఒంగోలు బ్రాంచ్ కు చెల్లించవలసిన బకాయి సొమ్ము తేది: 31.12.2023 నాటికి రూ.1,68,80,360/- (అక్షరాలా ఒక కోటి అరవై ఎనిమిది లక్షల ఎనభై వేల మూడు వందల అరవై రూపాయలు మాత్రమే) + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా సదరు మొత్తం ఋణగ్రహీత(లు)/సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) :

1. మెస్సర్స్ హిల్ టాప్ ఎక్స్‌పోర్ట్స్, ప్రొప్రైటర్. శ్రీ గోపవరపు చెన్నారెడ్డి (మరణించినారు), 4-1-130(2), రాజపానగల్ రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.
2. శ్రీ గోపవరపు చెన్నారెడ్డి (మరణించినారు) ప్రాతినిధ్యం వహిస్తున్న చట్టరీత్యా వారసులు :
   (ఎ) శ్రీమతి గోపవరపు లక్ష్మి, 4-1-130(2), రాజపానగల్ రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.
   (బి) గోపవరపు విష్ణుప్రియ, 4-1-130(2), రాజపానగల్ రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.
   (సి) గోపవరపు వినయ్, 4-1-130(2), రాజపానగల్ రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.
3. శ్రీ గోపవరపు లక్ష్మి (మరణించినారు) ప్రాతినిధ్యం వహిస్తున్న చట్టరీత్యా వారసులు :
   (ఎ) గోపవరపు విష్ణుప్రియ, 4-1-130(2), రాజపానగల్ రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.
   (బి) గోపవరపు వినయ్, 4-1-130(2), రాజపానగల్ రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

వేలం తేది మరియు సమయం : 28-02-2024, మ॥. 12.00 గం॥ల నుండి సా॥.05.00 వరకు

రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాలు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు చూడండి https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp మరియు "లాగిన్ మరియు రిజిస్ట్రేషన్ కొరకు బయర్ సైట్" ను క్లిక్ చేయండి.

స్థిరాస్తి వివరములు

ప్రకాశం జిల్లా, ఒంగోలు టౌన్ మరియు మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలో, కర్నూలు రోడ్, ప్రగతి రియల్ ఎస్టేట్ వెంచర్ లేఅవుట్ ప్లాన్, ప్లాట్ నెం.82 & 83 వద్ద పేర్నమిట్ట గ్రామ సర్వే నెం.61 లో ఒక్కొక్క ప్లాట్ విస్తీర్ణం 242.66 చ॥గ॥ల ఖాళీ వ్యవసాయేతర భూమి యావత్తు ఆస్తి శ్రీమతి గోపవరపు లక్ష్మి గారికి చెందినది. ప్లాట్ నెం.82నకు హద్దులు (242.66 చ॥గ॥లు) : తూర్పు : బి రోసి రెడ్డి గారి భూమి, దక్షిణం : ప్లాట్ నెం.83, పడమర : 24 అ॥ల రోడ్డు, ఉత్తరం : బి మునలయ్య గారి భూమి. ప్లాట్ నెం.83నకు హద్దులు (242.66 చ॥గ॥లు) : తూర్పు : బి రోసి రెడ్డి గారి భూమి, దక్షిణం : ప్లాట్ నెం.84, పడమర : 24 అ॥ల రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.82.

రిజర్వు ధర: రూ.18,57,000/-	ధరావత్తు: రూ.1,85,700/-	బిడ్ పెంపుదల రూ :19,000/-

బిడ్డర్లు అమ్మకమునకు సంబంధించిన నియమ నిబంధనల కొరకు మరియు ఇతర వివరాల కొరకు ఇ-వేలంలో పాల్గొనడానికి తమ బిడ్‌లు దాఖలు చేసేముందు వెబ్‌సైట్ www.unionbankofindia.co.in మరియు https://mstcecommerce.com (Common Landing platform for E-Auction of Bank Properties) చూడవలసినదిగా సూచించడమైనది. అధీకృత అధికారి వారి పరిజ్ఞానం మేరకు ఆస్తిపై ఎటువంటి ఎన్‌కంబరెన్స్‌లు లేవు. ఆసక్తి గల బిడ్డరు వేలం యొక్క పూర్తి వివరములు మరియు ఆస్తి తనిఖీ చేసుకొనేందుకు అధీకృత అధికారి శ్రీ బిభు ప్రసాద్ సాహో గారిని తేది.21-02-2024 న సంప్రదించవచ్చును. సంప్రదించవలసిన మొబైల్ నెం.. 7004070260 (మొబైల్), ఇ-మెయిల్ : ubin0902756@unionbankofindia.bank.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) / రూల్ 9(1)ల ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసుగా ప్రకటన పై లోనురు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

ప్రదేశం : ఒంగోలు
తేది : 02.02.2024

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, UMFB ఒంగోలు బ్రాంచ్

అక్కచెల్లెమ్మలకు అండగా జగనన్న

- సంక్షేమ ప్రభుత్వాన్ని మరోమారు దీవించండి
- మహిళలకు కనిగిరి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి దద్దాల* విజ్ఞప్తి
- వెలిగండ్లలో 520 డ్వాక్రా సంఘాలకు రూ.4.64 కోట్ల ఆసరా చెక్కు పంపిణీ



డ్వాక్రా సంఘాలకు వైఎస్సార్ ఆసరా చెక్కు అందజేస్తున్న దద్దాల నారాయణయాదవ్

వెలిగండ్ల: డ్వాక్రా సంఘాల మహిళల రుణాలు నాలుగు విడతల్లో మాఫీ చేస్తానని ఇచ్చిన హామీని సీఎం వైఎస్ జగన్‌మోహర్‌రెడ్డి నెరవేర్చారని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ పేర్కొన్నారు. అక్కచెల్లెమ్మలకు అండగా నిలిచి ఆర్థిక భరోసా కల్పించిన సీఎం వైఎస్ జగన్‌ను మరోమారు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం వెలిగండ్ల మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నాలుగో విడత వైఎస్సార్ ఆసరా పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన దద్దాల నారాయణయాదవ్ మాట్లాడుతూ.. 2019 ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల్లో 99 శాతం హామీలను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని పేర్కొన్నారు. జగనన్న ప్రభుత్వంలో మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించారని, ఇచ్చిన మాట ప్రకారం రుణాలకు వడ్డీ సైతం చెల్లించారన్నారు. తొలుత సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం వెలిగండ్ల మండలంలో 520 గ్రూపులకు చెందిన 5167 మందికి నాలుగో విడత ఆసరా కింద మంజూరైన రూ.4.64 కోట్ల చెక్కు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గుంటక తిరుపతిరెడ్డి, ఎంపీపీ రామన మహాలక్ష్మి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రామన తిరుపతిరెడ్డి, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, కనిగిరి జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఏపీఎం లక్ష్మీనారాయణ, పీసీపల్లి ఎంపీపీ జెఫన్యా, పీసీపల్లి నాయకులు ఓకే రెడ్డి, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సర్పంచ్‌లు తాతపూడి సురేష్‌బాబు, కృష్ణారెడ్డి, నరేంద్ర,గాలి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ కాకర్ల వెంకటేశ్వర్లు, ముదిరాజ్ సంఘ రాష్ట్ర కార్యదర్శి కె.పద్మావతి, ఎంపీటీసీలు డి.జనార్దన్‌రెడ్డి, వెంకట గురవయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు కటికల వెంకటరత్నం, రామన బాస్కర్‌రెడ్డి, ఎలికె రమణయ్య, వై.నాగూర్‌యాదవ్, వెంకటరెడ్డి, మేడం ఆదిరెడ్డి, పాణ్యం మురళి, చిలకల నారాయణరెడ్డి, ఉండేల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

14న పశువుల వేలం

నాగులుప్పలపాడు: మండల పరిధిలోని చదలవాడ పశు ఉత్పత్తి క్షేత్రంలో ఈ నెల 14వ తేదీన ఒంగోలు జాతి పశువుల వేలం నిర్వహించనున్నట్లు డీడీఏ రవికుమార్ తెలిపారు. ఒంగోలు జాతి పాడి ఆవులు 9, ఒట్టి ఆవులు 19, పెయ్య దూడలు 8, ఒంగోలు జాతి కోడె దూడలు 6 మొత్తం 42 పశువులకు వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనేవారు రూ. 5 వేల ధరావత్తు చెల్లించాలని తెలిపారు. వివరాలకు 93929 01049ను సంప్రదించాలన్నారు.

యువకుడు ఆత్మహత్య

- బెట్టింగ్ భూతమే కారణమని అనుమానం!

దర్శి: బెట్టింగ్‌లకు అలవాటు పడిన ఓ యువకుడు.. అప్పుల ఊబిలో కూరుకుపోయి అర్ధంతరంగా తనువు చాలించాడు!. అప్పులు తీర్చే మార్గం కానరాకపోవడంతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన దర్శి మండలంలోని బొట్లపాలెం గ్రామంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. అందిన సమాచారం ప్రకారం.. బొట్లపాలెం గ్రామానికి చెందిన చలువాది శివ(22) అనే యువకుడు నూడిల్స్ బండి నిర్వహిస్తూ తల్లి, తమ్ముడితో కలిసి జీవనం సాగిస్తున్నాడు. తండ్రి కొన్నేళ్ల క్రితం ఉరేసుకుని మృతి చెందాడు. నూడిల్స్ బండి నిర్వహించే క్రమంలోనే బెట్టింగ్‌లకు అలవాటుపడ్డాడు. అప్పు చెల్లించే మార్గం తెలియక కొద్దిరోజులుగా మనోవేదనకు గురయ్యాడు. సోమవారం రాత్రి తన ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అనుమానాస్పద కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. శివ మృతికి బెట్టింగ్‌లే కారణమని స్థానికులు చర్చించుకోవడం కనిపించింది.

అనుమానాస్పద మృతి కాదు.. హత్య

- ప్రెస్‌మీట్‌లో సీఐ ఆవుల వెంకటేశ్వర్లు వెల్లడి
- 48 గంటల్లో కేసు ఛేదన



వివరాలు వెల్లడిస్తున్న సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రెహమాన్

మార్కాపురం: పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈనెల 3న బోడపాడు రోడ్డులో రోడ్డుపై తీవ్ర గాయాలతో అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన కేసు.. హత్యగా నిర్ధారణ అయినట్లు సీఐ ఆవుల వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో వివరాలు వెల్లడించారు. ఈ నెల 3వ తేదీ రాత్రి 10.30 గంటల సమయంలో బోడపాడు రోడ్డులోని ఈశ్వరమ్మ గుడి వద్ద 43 ఏళ్ల వ్యక్తి చనిపోయినట్లుగా వీఆర్‌ఓ బడేసాహెబ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద కేసు నమోదు చేశారు. అయితే మృతుని ఒంటిపై గాయాలుండటంతో అనుమానంతో దర్యాప్తు ప్రారంభించారు. వివిధ కోణాల్లో దర్యాప్తు చేయగా.. సీసీ పుటేజీతో పాటు సంఘటన స్థలంలో లభించిన ఆధారాలతో మీనా మసీదుకు చెందిన నల్లబోతుల రవిశేఖర్, డ్రైవర్స్ కాలనీకి చెందిన మోతుకూరి పవన్ కుమార్‌లను అనుమానితులుగా గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో వారే హత్య చేసినట్లు ఒప్పుకున్నారన్నారు. మృతుడు కనిగిరి మండలం శంఖవరం గ్రామానికి చెందిన తోట శ్రీనుగా గుర్తించామని, నిందితులైన రవిశేఖర్ పవన్‌కుమార్, తోట శ్రీనులు ఒకరికొకరు బాగా తెలుసని, తరచూ మద్యం సేవిస్తూ ఉంటారని తెలిపారు. ఇదే క్రమంలో ఈ నెల 3వ తేదీ రాత్రి తోట శ్రీనును మిగిలిన ఇద్దరు మద్యం సేవించేందుకు ఆటోలో తీసుకునివెళ్లారు. మార్గ మధ్యంలో కొనుగోలు, తాగే విషయంలో రవిశేఖర్, పవన్‌కుమార్‌లకు గొడవ జరిగింది. ఈ క్రమంలో ఇద్దరు కలిసి శ్రీనును ఆటోలో నుంచి తోసివేయడంతో బోడపాడు రోడ్డులోని ఈశ్వరమ్మ గుడివద్ద కింద పడ్డాడు. సిమెంటు రోడ్డు కావడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో రక్తస్రావమై శ్రీను మృతి చెందాడు. 48 గంటల్లో కేసును ఛేదించి నిందితులను ఇద్దరినీ అరెస్టు చేసి ఆటోను కూడా స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. ప్రెస్‌మీట్‌లో పట్టణ ఎస్సై రెహమాన్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు ముగిసిన ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న సబ్‌కలెక్టర్

మార్కాపురం: మార్కాపురం డివిజన్‌లోని మార్కాపురం, యర్రగొండపాలెం, బేస్తవారపేట, దోర్నాల, గిద్దలూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల పోస్టులకు మంగళవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 5 ప్రాజెక్టుల పరిధిలో 8 టీచర్ పోస్టులకు 31 మంది దరఖాస్తు చేసుకోగా 28 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. 24 హెల్పర్ పోస్టులకు 51 మంది దరఖాస్తు చేసుకోగా 45 మంది హారజయ్యారు. 3 మినీ అంగన్‌వాడీ పోస్టులకు సంబంధించి కేవలం ఒక్కరే హాజరయ్యారు. సబ్‌కలెక్టర్ రాహుల్‌మీనా, ప్రాజెక్టు డైరెక్టర్ మాధురి, సీడీపీఓలు సుశీల, పద్మావతి, నాగమణి, జ్యోతి పాల్గొన్నారు.

డాక్టర్ రవికుమార్‌కు పీహెచ్‌డీ ప్రదానం



గవర్నర్ రవి నుంచి పీహెచ్‌డీ పట్టా అందుకుంటున్న రవికుమార్

మార్కాపురం: మార్కాపురం మెడికల్ కాలేజీలోని ఫిజియాలజీ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ పి.రవికుమార్‌కు తమిళనాడులోని అన్నామలై యూనివర్సిటీ పీహెచ్‌డీ ప్రదానం చేసింది. తమిళనాడులోని అన్నామలై నగర్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ ఆర్‌ఎన్ రవి, విద్యా శాఖ మంత్రి, ప్రో చాన్స్‌లర్ పోన్‌ముడి, ఇస్రో చంద్రయాన్-3 ప్రాజెక్టు డైరెక్టర్ వీరముత్తువేల్ చేతులమీదుగా డాక్టర్ రవికుమార్ పీహెచ్‌డీ అందుకున్నారు. గుంటూరు జిల్లా మాచర్లకు చెందిన రవికుమార్ ఇటీవల కడప మెడికల్ కళాశాల నుంచి మార్కాపురం మెడికల్ కాలేజీకి అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, స్థానిక మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజమన్నార్, ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు అభినందించారు.